క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

కుభీర్: కుభీర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు మంగళవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తస్తంభాల ఏర్పాటు, ఇతర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

జడ్జి మరణం తీరని లోటు



సంతాపం తెలుపుతున్న న్యాయవాదులు

ఖానాపూర్: తెలంగాణ హైకోర్టు జడ్జి జి.ప్రియదర్శిని అనారోగ్యంతో మరణించడం న్యాయవ్యవస్థకు తీరని లోటని ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సురేశ్ అన్నారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో మృతి చెందిన జడ్జికి మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాజలింగం, న్యాయవాదులు కిశోర్‌నాయక్, వినయ్, అంజ ర్, వేణుగోపాల్, రవి, సలీంఖాన్, రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

కారల్‌మార్క్స్‌కు నివాళి

ముధోల్: మండలంలోని కారేగాం గ్రామంలో సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కారల్‌మార్క్స్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కారల్‌మార్క్స్ గొప్పతనాన్ని పలువురు వివరించారు. కార్యక్రమంలో నాయకులు గైని మురళీమోహన్, తదితరులున్నారు.

ధర్నా జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖానాపూర్: హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో ఈనెల 8న జరిగే రైతుధర్నాను జయప్రదం చేయాలని ఏఐయూకేఎస్ నాయకులు కోరారు. సోమవారం మండలంలోని అడవి సారంగాపూర్ పంచా యతీ పరిధి జిల్లేడుకుంట గ్రామంలో అఖిల భారత ఐక్య రైతుసంఘం ఆధ్వర్యంలో రైతుధర్నాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర అందించేలా చట్టం తీసుకురావాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని కోరారు. చందు, మోహన్, శంకర్, సుందర్, దేవరావు, నాగరావు, రాజేశ్ తదితరులు ఉన్నారు.

కులపత్రం రద్దు చేయాలి

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ పంచాయతీ పరిధి బుడగజంగం వాడలో మతం మారిన పలువురి కులధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని కోరుతూ సోమవారం గ్రామంలోని ఆ కుల సంఘసభ్యులు, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై గ్రామ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో విన్నవించి కుల పత్రాలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు దుర్గయ్య, సాయన్న, రాజు, లక్ష్మణ్, సునీల్, శివప్రసాద్, గంగాధర్, రవీందర్, ప్రణయ్, వెంకటేశ్, హరీశ్, ఉపేందర్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

భైంసాటౌన్: పట్టణంలోని శ్రీ స్వామి వివేకానంద ఆవాసంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి వాసు కోరారు. సోమవారం ఈ శిక్షణ శిబిరం ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో విద్యార్థులకు యోగా, వేదగణితం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి, ఆరోగ్యం, ధర్మం, సంస్కృతిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. తెలంగాణ ప్రాంత సేవాభారతి ఉపాధ్యక్షులు డాక్టర్ సుమలత, కిశోరీ వికాస్ సహ కార్యదర్శులు శ్రీదేవి, జయప్రద, వందన, విజయ్‌కుమార్, కృష్ణదాస్, శైలేశ్ పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వేసవి శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యం అల్పాహారం అందజేశారు. పీడీ ఇమ్రాన్, పీఈటీ ఆ రిఫ్, అంబేడ్ కుమార్, షౌకత్‌పాషా ఉన్నారు.

'అర్హులకు కేటాయించాలి'

ఖానాపూర్: పట్టణంలోని కొమురం భీం చౌరస్తాలో డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఉన్న అనర్హులను ఖాళీ చేయించి.. వాటిని అర్హులకు కేటాయించాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పస్పుల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన అధికారులు.. వెనకడుగు వేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయమై కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



పేరుకే పశువైద్యశాల..

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ పశువైద్యశాల సిబ్బంది లేక నిరుపయోగంగా మారింది. ఇక్కడ పని చేసే పశువైద్యాధికారి బదిలీపై వెళ్లడంతో మూగజీవాలకు వైద్యం అందడం లేదు. ఉన్నతాధికారులు.. సిబ్బందిని నియమించి పశువైద్యశాలను వినియోగంలోకి తీసుకురావాలని పశుపోషకులు కోరుతున్నారు.



వేలాడుతున్న తీగలను సరిచేయరూ..

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ నుంచి బాబాపూర్ గ్రామంలోని రాజరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో త్రీఫేజ్ లైన్ విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి.. వేలాడుతున్న తీగలను సరిచేయాలని భక్తులు వేడుకుంటున్నారు.



కాలువ ఇలా.. నీళ్లు వెళ్లేదెలా?

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్ గ్రామం వద్ద సరస్వతి కాలువకు ఉపకాల్వ అయిన డీ-16లో చెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డంగా మారుతున్నాయి. దీంతో దిగువకు నీరు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

చెరువుమట్టి.. చేనుకు బలం

- దిగుబడి పెరుగుతుందంటున్న రైతులు
- చేన్లలో పోయించి చల్లుకుంటున్న వైనం
- గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

లక్ష్మణచాంద: వచ్చే నెలలో వానాకాలం సాగు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్నదాతలు పంట చేలను సారవంతం చేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. ఏటా మూడు పంటలు పండిస్తుండటంతో నేల తనలోని సారం కోల్పోతుంది. ప్రస్తుతం గ్రామాల్లోని చెరువులు, కుంటలలో నీళ్లు అడుగంటడంతో ఉపాధిహామీ పథకం కింద పూడికతీత పనులు చేపడుతున్నారు. తద్వారా చెరువులు, కుంటల్లో నీటి నిల్వ పెరడంతోపాటు చెరువు (నల్ల) మట్టిని వ్యవసాయ భూములకు తరలించవచ్చు. పూడిక తీసిన చెరువు మట్టిని భూమిలో పోసుకుంటే భూసారం పెరుగుతుందని వ్యవసాయాధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు కొంత చెల్లించి చెరువు మట్టిని ట్రాక్టర్ల ద్వారా తమ చేన్లలో పోసి తరలించుకుంటున్నారు.



రాచాపూర్‌లో చేనులో పోసిన నల్లమట్టి

లాభాలివే..

చెరువు మట్టిలో ఒండ్రు, బంకమట్టితోపాటు పంటలకు అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాష్‌తోపాటు ఇతర సూక్ష్మ పోషకాలు ఉంటాయి.

- చెరువు మట్టిని చేనులో పోసుకొని చేనంతా చల్లుకోవడం ద్వారా నేలకు అన్ని పోషకాలు అందుతాయి. దీంతో నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది.
- నల్లమట్టిలో సేంద్రియ కర్బనం, సూక్ష్మ పోషక మూలకాలు అధికంగా ఉంటాయి. దీంతో మొక్కలు రోగ నిరోధక శక్తిని కల్గి ఉంటాయి.
- రసాయన ఎరువులకు బదులు నల్లమట్టిని వినియోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి.

50 ట్రిప్పులు పోశాం..



వ్యవసాయాధికారుల సూచనలతో ఉపాధిహామీ పథకం కింద చెరువుల్లోంచి తీస్తున్న నల్లమట్టిని చేన్లలో పోసుకుంటున్నాం. పెట్టుబడులు తగ్గుతున్నాయి. నామమాత్రంగా చెల్లించి 50 ట్రాక్టర్ ట్రిప్పుల మట్టిని పోశాం.

– గంగారెడ్డి, రైతు, చామన్‌పెల్లి

దిగుబడి పెరిగింది



గత వానాకాలం పంట వేయడానికి ముందు చెరువులోని నల్లమట్టిని చేనులో పోయించాం. దీంతో రెండు నుంచి నాలుగు క్వింటాళ్ల పంట దిగుబడి ఎక్కువగా వచ్చింది. దీంతో ఈసారి కూడా మట్టిని చేనులో పోయిస్తున్నాం.

– జనార్దన్, యువరైతు, కనకాపూర్

భూసారం పెరుగుతుంది



చెరువులో పూడికతీయగా వచ్చిన నల్లమట్టిని పంట చేలకు తరలిస్తే భూసారం పెరుగుతుంది. ఇసుక, దుబ్బనేలలో నల్లమట్టి పోస్తే నీటిని నిల్వ చేసే సామర్థ్యంతోపాటు పంట దిగుబడి కూడా పెరుగుతుంది.

– ఏవో వసంత్‌రావు

ఘనంగా బీరప్ప–కామరాతి కల్యాణం



లోకేశ్వరం : కల్యాణ వేడుకలో పెద్దలు

లోకేశ్వరం: మండలంలోని హవర్గ గ్రామంలో బీరప్ప స్వామి– కామరాతి కల్యాణ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కుర్మ సంఘం సభ్యులు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మ పండుగ, సరుగు, లగ్గం బోనాలను బీరప్పకు నైవేద్యంగా సమర్పించారు. ఈసందర్భంగా కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వేడుకలను తిలకించేందుకు గ్రామస్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో కుర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు జెడ్ల రాజారాం, కురుమ సంఘం పెద్దలు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని బావాపూర్(కె) గ్రామంలో బీరప్ప–కామరాతి కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కుర్మ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆలయంలో కల్యాణ వేడుకను భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం పలు పూజాది కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంటను దళారులకు అమ్మొద్దు



వానల్‌పాడ్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్

భైంసారూరల్: రైతులు తమ పంటను దళారులకు అమ్ముకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్, పేండ్‌పెల్లి, వానల్‌పాడ్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వైస్ చైర్మన్ ఫారూఖ్‌అహ్మద్, నాయకులు, రైతులు, ఐకేపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన ఫార్మర్ రిజిస్ట్రీ



వివరాలు నమోదు చేస్తున్న ఏఈవో పవిత్ర

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని రైతువేదికలో సోమవారం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రారంభమైనట్లు ఏఈవో పవిత్ర తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మణచాందకు చెందిన పలువురు రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలన్నారు. ఇందు కోసం రైతులు ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ అనుసంధానించిన మొబైల్ ఫోన్ తీసుకుని ఏఈవోలను సంప్రదించాలని ఏఈవో సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు ఉన్నారు.

అక్రమ వలసదారులను పంపించాలి



భైంసాలో వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు



కడెంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు



తానూరులో వినతిపత్రం ఇస్తున్న కార్యకర్తలు

భైంసాటౌన్: మన దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్ మద్దతుతో ఉగ్రవాదులు అమాయక పౌరులను బలి తీసుకోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ నేపథ్యంలో వీసా గడువు ముగిసిన, వీసాలు సస్పెండైన పాకిస్తాన్ జాతీయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు రావుల రాము, మండలాధ్యక్షురాలు సుష్మరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సాయినాథ్, కపిల్, పోశెట్టి, పట్టణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: మన దేశంలోకి వచ్చిన వలసదారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు ఉపేందర్, మనోజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. సత్యవతి, రవీందర్‌రెడ్డి, బుచ్చన్న యాదవ్, సంతోష్, గిరి, అనిల్‌రావు, రమేశ్, వరుణ్ తదితరులు ఉన్నారు.

కడెం: రాష్ట్రంలో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశీయులను భారతదేశం నుంచి పంపించాలని బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ నాయకులతో కలిసి మండలకేంద్రంలో తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. రమణారెడ్డి, గంగాధర్, ప్రవీణ్, నల్గొండ, కృష్ణ, శ్రీరాం, శ్రీనివాస్ ఉన్నారు.

సారంగపూర్: అక్రమంగా చొరబడిన పాకిస్తాన్, బంగ్లాదేశ్ పౌరులను తమ దేశాలకు పంపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కాల్వ నరేశ్ పేర్కొన్నారు. ఈమేరకు తహసీల్దార్ శ్రీదేవికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. సాహెబ్‌రావు, గంగారెడ్డి, విలాస్, రాజేశ్వర్, వీరయ్య, కరుణసాగర్‌రెడ్డి, రాజు, ఉమేశ్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం (కుంటాల): అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను తమ దేశాలకు పంపించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ నరేశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందించారు. బీజేపీ మండలాధ్యక్షుడు అప్క గజ్జారాం, పసుల నవీన్, కట్ట రవి, సూర్యవంశీ, సాయినాథ్ ఉన్నారు.

తానూరు: పాకిస్తానీయులను తమ దేశం పంపించాలని కోరుతూ బీజేపీ కార్యకర్తలు తహసీల్దార్ లింగంమూర్తికి వినతిపత్రం అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, యాతాలం చిన్నారెడ్డి, మారుతి, చక్రప్ప, నర్సింలు, సోమ్‌నాథ్, నాగేశ్, గజానంద్, మాధవ్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సోన్: అక్రమ చొరబాటుదారులను దేశం నుంచి తరిమివేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు మారగంగారెడ్డి అన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు తహసీల్దార్ మల్లేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మామిడాల సంతోష్, గడ్డం నరసయ్య, మస్కాపురం పోశెట్టి, సోన్పపేట గంగారెడ్డి, పెసరి గణేశ్, చిలక సాయినాథ్, జనతా నర్సయ్య, నరేశ్, రాజు, రవి, సురేశ్ పాల్గొన్నారు.



సోన్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నేతలు



లోకేశ్వరంలో..

లోకేశ్వరం: రోహింగ్యాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని తహసీల్దార్ మోతీరాంకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. బీజేపీ మండల కన్వీనర్ బోడికె సాయన్న, ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, చిన్నారావు, నల్ల రమేశ్, మురళి, రాజశేఖర్, సంజీవ్‌రెడ్డి, విలాస్, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

ముధోల్: దేశంలోకి అక్రమంగా చొరబడిన రోహింగ్యాలను తరిమి వేయాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్మపురి శ్రీనివాస్, మోహన్‌యాదవ్, కదం సంతోష్‌పటేల్, కాసారం శ్రీకాంత్, బత్తినొళ్ల సాయి, విజయ్ తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్యలు రానీయొద్దు

దస్తురాబాద్: గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డీఆర్డీఏ ఏపీడీ నాగవర్ధన్ అన్నారు. సోమవారం దస్తురాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు, ఈజీఎస్ పనుల్లో అలసత్వం వహించే ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఏపీవో రవిప్రసాద్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో గాలివాన

కడెం: మండలంలోని కొండుకూర్, పాండ్వపూర్, ఉడుంపూర్ తదితర గ్రామాల్లో సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. పలు గ్రామాల్లో పంటలు దెబ్బతినట్లు రైతులు పేర్కొన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పంటను కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు.

కర్రలే..కరెంటుకు ఆధారం





కడెం: మండలంలోని దిల్దార్‌నగర్ గ్రామపంచాయతీ సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి పదికిపైగా కర్ర స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ విద్యుత్ లైను ద్వారానే నర్సరీ బోర్, ఇతర అవసరాలకు విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. ఈదురుగాలుల సమయంలో వర్షాలు కురిసినప్పుడు కర్రలు విరిగే ప్రమాదం ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి ఈ కర్రల స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

చల్లబడ్డ వాతావరణం



కమ్ముకున్న మబ్బులు



శివాజీ చౌక్‌లో..



టవల్ కప్పుకొని బైక్‌పై వెళ్తున్న యువకులు

జిల్లాకేంద్రంలో సోమవారం సాయంత్రం చిరుజల్లులు కురువడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. కొద్దిరోజులుగా పెరిగిన ఎండలు, తీవ్రమైన ఉక్కపోతతో జనం ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. వాతావరణంలో మబ్బులు కమ్ముకొని వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. అనంతరం చిరుజల్లులు కురువడంతో జిల్లావాసులు హర్షం వ్యక్తం చేశారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్